ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర

సంపుటి : 13
సంచిక : 266

పేజీలు : 5 వెల రూ. 2/-

మంగళవారం
20 డిసెంబర్ 2025

PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

## భయపెడుతున్న వెండి ధరలు

రోజురోజుకూ గరిష్ట ధరలు నమోదు



2 లో

## పార్టీ వ్యవహారాలపై కవిత వేగంగా అడుగులు

- పలువురు ప్రముఖులతో వరుస భేటీలు
- వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌తో సమాలోచనలు



2 లో

# మేడారంలో గద్దెల పునఃప్రారంభం

### కుటుంబంతో కలసి పాల్గొన్న సిఎం రేవంత్

**ఏఎం న్యూస్, ములుగు,జనవరి19:** మేడారంలో గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పునఃప్రారంభించారు. అనంతరం తన కుటుంబంతో కలిసి వనదేవతలు సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని సీఎం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను రేవంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ మేయర్ సుధారాణి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సిఎం మేడారం రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.





## నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణ

- అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోరు
- పోలీస్ అధికారులకు హరీష్ రావు సూటి ప్రశ్న



2 లో

## ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

- పోలండ్ విదేశాంగ మంత్రితో భేటీలో జైశంకర్
- ఉగ్రవాద నిర్మూలనకు కలిసి పనిచేస్తామని పోలండ్ హామీ



2 లో

# బోధన్ అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- రేవంత్ రెడ్డి నిలువెల్లా తెలంగాణ ద్రోహి..
- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- బోధన్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం
- షకీల్ నాయకత్వంలో 36 కౌన్సిలర్ స్థానాలు బీఆర్ఎస్‌వే
- మహిళలకు రూ.2,500 హామీ మోసం.. ఒక్కో మహిళకు రూ.60 వేల బాకీ
- రైతులను నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్ పాలన
- అవినీతి కుంభకోణాల్లో కాంగ్రెస్ మంత్రులు
- కేసీఆర్ మాత్రమే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

2 లో



# పార్టీ వ్యవహారాలపై కవిత వేగంగా అడుగులు

**ఏఎం న్యూస్, హైదరాబాద్,జనవరి19:**
వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణ రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావిస్తున్నారు. ఇప్పటికే ఆమె ఆ దిశగా కసరత్తు మొదలు పెట్టారు. బలమైన శక్తిగా తిరిగి వస్తానంటూ ఆమె మండలిలో భావోద్వేగ ప్రసంగం చేశారు. తెలంగాణ జాగృతినే పార్టీ మార్చి ముందుకు వెళ్లాలన్న సమాలోచనలు చేస్తున్నారు. సొంత పార్టీని స్థాపించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని ఆమె నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందుకోసం ఆమె వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా ఎన్నికల వ్యూహకర్త, జన్ సూరాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్‌తో కవిత వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. దాదాపు 60 రోజుల వ్యవధిలో రెండుసార్లు ప్రశాంత్ కిశోర్ హైదరాబాద్ వచ్చి.. కవితతో భేటీ అయినట్లు సమాచారం. సంక్రాంతి పండగ వేళ.. హైదరాబాద్‌లో కవిత, పీకేలు సమావేశమయ్యారని తెలుస్తోంది. . ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల కోసం పార్టీ ఏర్పాటు.. తమ పార్టీని ప్రజలు ఓన్ చేసుకోవడం.. ప్రజల కోణంలో ఎలా పనిచేయాలనే అంశంతో పాటు వివిధ అంశాలపై ప్రశాంత్ కిశోర్‌తో కవిత సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఇక పార్టీ విధానాల రూపకల్పన కోసం ఇప్పటికే 50 కమిటీలతో కవిత అధ్యయనం చేయిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పరిరక్షణ కోసం పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో కవిత వేగం పెంచిన విషయం విదితమే. ఇప్పటికే ప్రజల్లోకి వెళుతూ బీఆర్ఎస్‌ను దునుమాడుతున్నారు. తండ్రి కెసిఆర్ పాలనపై విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పైనా విమర్శలు చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత క్రియాశీలక పాత్ర పోషించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అదే సమయంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో నాటి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కవిత గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అంటే.. 2019లో అదే స్థానం నుంచి మళ్లీ బరిలో దిగి.. బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. టీఆర్ఎస్ తరఫున కవితను శాసనమండలికి ఆ పార్టీ అధినేత కేసీఆర్ పంపారు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా కవిత ప్రజల్లోకి వెళ్లారు. జనం బాట పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ.. ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలపై ప్రభుత్వాన్ని ఆమె నిలదీస్తున్న విషయం విదితమే. సొంత పార్టీ స్థాపించడం ద్వారా.. రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రముఖ రాజకీయ పార్టీలకు బలమైన పోటీగా నిలవాలని కవిత భావిస్తున్నారు. అందుకోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నారామె. ఈ నేపథ్యంలో ఇలా ప్రశాంత్ కిశోర్‌తో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. గతంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ తెలంగాణలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావించారు. అప్పట్లో ప్రశాంత్ కిశోర్‌తో కేసీఆర్ పలుమార్లు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. కానీ ఆ ఎన్నికల్లో తెలంగాణ ఓటర్లు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన సంగతి తెలిసిందే. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో మళ్ళీ బిఆర్ఎస్‌కు అధికారం కల్ల అని తెలిసిపోయింది. దీంతో పార్టీ నుంచి బయటకు వచ్చిన కవిత సొంత ఎజెండతా రాజకీయాలు సాగిస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు లక్ష్యంగా పోరాటం చేస్తున్నారు.

# నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణ

ఏఎం న్యూస్, హైదరాబాద్,జనవరి19:
నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. భాజపా, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలను పక్కన పెట్టి వాటాల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ సీఎంకు.. అసలైన కాంగ్రెస్ వాదులకు మధ్య వార్ నడుస్తోందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల అరాచకాలపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. వ్యాపారులను తుపాకులతో బెదిరించి, కమీషన్లు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె చెప్పిందని గుర్తుచేశారు. సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి బెదిరించాడని మంత్రి కుమార్తె చెప్పిందని తెలిపారు. అలంపూర్‌లో రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఏఐసీసీ నేత ఎమ్మెల్యే సంపత్ కుమార్ రూ.8 కోట్లు కావాలని కాంట్రాక్టర్లను బెదిరించాడని తెలిపారు. ఈ ఘటనపై స్వయంగా కాంట్రాక్టరే వచ్చి ఫిర్యాదు చేశాడని.. అయినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై సిట్ ఏది అని నిలదీశారు. జర్నలిస్టులను వేధించడానికి సిట్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించడానికి సిట్‌లు, కమీషన్లు ఏర్పాటు చేస్తున్నారని.. మరి సంపత్ మీద సిట్ ఉండదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఖాకీ బుక్ అందరికీ సమానమే అని నీతులు చెప్పారు కదా.. ఇప్పుడు ఏమైందని డీజీపీ శివధర్ రెడ్డిని ప్రశ్నించారు. మీ ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా అని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను బెదిరించిన సీపీ సజ్జనార్ రూల్ బుక్ ఏమైందని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వచ్చిందని చెబుతున్నారని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వస్తే ముఖ్యమంత్రిగా ఫెయిల్ అయినట్లే కదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి తెలియకుండా సిట్ ఎలా వస్తుందని నిలదీశారు. రాష్ట్ర అడ్మినిస్ట్రేటర్ అయిన సీఎం ఏం చేస్తున్నాడని అడిగారు. ఇకపోతే బీఆర్ఎస్ జెండాలను కూల్చాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. బిడ్డా రేవంత్! బీఆర్ఎస్ జెండా గద్దెల జోలికొస్తే.. నీ గద్దె కూలడం ఖాయం, జాగ్రత్త అని హెచ్చరించారు. బీఆర్ఎస్ గద్దెలను కూల్చితే దుమ్ము.. దుమ్ము అయిపోతావ్ అని వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. హౌలా మాటలు బంద్ పెట్టి.. ముందు ఆరు గ్యారంటీలు అమలు చేయాలని హితవు పలికారు. కేబినెట్‌లో రైతుబంధు, ఎరువులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చ జరగలేదని హరీశ్‌రావు తెలిపారు. 20 లక్షల విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి ఆటలాడుకుంటున్నాడని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ అప్పటి సీఎం అంజయ్యను అవమానించారని, ఆ అవమానంతోనే టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ భూస్థాపితం కావాలనే టీడీపీని నెలకొల్పారని తెలిపారు. కాంగ్రెస్ భూస్థాపితం చేయడానికి గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎన్టీఆర్ పోరాడాడని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌కు మనశ్శాంతి కలగాలంటే కాంగ్రెస్ భూస్థాపితం కావాలన్నారు. ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదనే స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి టీడీపీ గురించి మాట్లాడుతున్నాడంటే బీజేపీతో అక్రమ సంబంధం ఉన్నట్టే కదా అని ప్రశ్నించారు.

# మనిషిని వెతికే ప్రయాణం

ఆ రాత్రి హైదరాబాద్ నగరం గాఢనిద్రలో ఉంది. కానీ సీనియర్ జర్నలిస్టు ముహమ్మద్ ముజాహిద్ కళ్ళల్లో మాత్రం నిద్ర వెనకాడుతోంది. పగలు జమాతే ఇస్లామీ హింద్ వారి "మానవ గౌరవాన్ని కాపాడండి" ప్రచారం ప్రారంభోత్సవంలో ఆయన విన్న మాటలు గుండెలోతుల్లో ఇంకా ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. ప్రవక్త ముహమ్మద్ (స) చెప్పిన ఆ మాట "ఒక అమాయక మానవ ప్రాణం పవిత్రమైన కాబా కంటే విలువైనది" ఆయన ఆలోచనలను కుదిపేస్తోంది. ముజాహిద్ నెమ్మదిగా కళ్లు మూసుకున్నారు. అలసటతో నిద్రలోకి జారుకున్న ఆయనకు ఒక అద్భుతమైన కల ఎదురైంది. అది కల కాదు.. చితికిపోతున్న నగరానికి దైవం చూపించిన ఆశాకిరణం!

కలలోని దృశ్యం: ముక్కలైన నగరం

కలలో ముజాహిద్ హైదరాబాద్ నడిబొడ్డున నిలబడి ఉన్నారు. చుట్టూ చిమ్మచీకటి. ఒక్కసారిగా ఒక పెద్ద శబ్దం వినిపించింది. చూస్తుండగానే ఆకాశమంత ఎత్తున్న ఒక భారీ అద్దం నేలకేసి కొట్టినట్లు ముక్కలైపోయింది. ఆ ముక్కల్లో ముజాహిద్?కు భయంకరమైన దృశ్యాలు కనిపించాయి.

ఒక అద్దం ముక్కలో.. 20 ఏళ్ల విక్రమ్ అనే యువకుడు మత్తు పదార్థాల మత్తులో తన ప్రాణాన్ని తానే చిదిమేసుకుంటున్నాడు. మరో ముక్కలో.. మతం పేరుతో మనుషులు గోడలు కట్టుకుని ఒకరినొకరు అనుమానంగా చూసుకుంటున్నారు. ఇంకో ముక్కలో.. అభంశుభం తెలియని ఆడపిల్ల ఆక్రందన. ముజాహిద్ ఆ దృశ్యం చూసి వణికిపోయారు. "నా నగరం ఇలా ముక్కలైపోతుంటే నేను కేవలం వార్తలు రాస్తూ కూర్చోవాలా?" అని కలలోనే రోదించారు.

చీకటిని చీల్చిన పిలుపు

సరిగ్గా అప్పుడే, ఆ చీకటిని చీల్చుకుంటూ ఒక తెల్లని కాంతి పుంజులా ప్రచార బృందం వీధుల్లోకి రావడం ముజాహిద్ చూశారు. వారి చేతుల్లోని ప్లకార్డులు నక్షత్రాల్లా మెరుస్తున్నాయి. వారు నడుచుకుంటూ వెళ్తుంటే.. ఆ పగిలిన అద్దం ముక్కలన్నీ అద్భుతంగా ఒకదానితో ఒకటి అతుక్కుపోతున్నాయి!

విక్రమ్ చేతిలోని సిరంజి కిందపడిపోయింది; అతను కన్నీళ్లతో ప్రచారకర్తను కౌగిలించుకున్నాడు. విద్వేషం నిండిన గోడలు కూలిపోయి, అక్కడ ఒకరినొకరు గౌరవించుకునే మనుషుల నవ్వులు వికసించాయి. ముజాహిద్ కలలోనే చిరునవ్వు చిందించారు. ఆ నగరమంతా ఇప్పుడు అద్దంలా స్వచ్ఛంగా, అందంగా మెరుస్తోంది.

ముగింపు సమావేశం: కల నిజమైన వేళ

ముజాహిద్ కళ్లు తెరిచారు. కిటికీ గుండా హైదరాబాద్ సూర్యకిరణాలు ఆయన నుదుటిని తాకాయి. అది కల కాదు, ఒక కర్తవ్య బోధ అని ఆయనకు అర్థమైంది.

జనవరి 31న జరిగిన ప్రచారం ముగింపు సమావేశం. వేదికపై జమాతే ఇస్లామీ హింద్ గ్రేటర్ హైదరాబాద్ సిటీ ప్రెసిడెంట్ గంభీరంగా కూర్చుని ఉన్నారు. ముజాహిద్ గారితో పాటు ఎందరో సీనియర్ జర్నలిస్టులు ఆ వేదికపైకి వెళ్లారు.

ముజాహిద్ మైకు అందుకుని, గద్గద స్వరంతో ఇలా అన్నారు: "నేను ఆ రాత్రి ఒక కల కన్నాను. ఈ నగరం ముక్కలైపోతుంటే, మీ ప్రచారం ఆ ముక్కలను మళ్లీ అతికించడం చూశాను. అధ్యక్షా! మీరు కేవలం 15 రోజుల ప్రచారం చేయలేదు.. హైదరాబాద్ చచ్చిపోతున్న మానవత్వానికి ప్రాణం పోశారు. ఒక జర్నలిస్టుగా కాదు, ఒక మనిషిగా మీకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను."




అక్కడ ఉన్న జర్నలిస్టులందరూ ఒక్కసారిగా చప్పట్లతో ఆ అభినందనను ఆమోదించారు. ముజాహిద్ కళ్ళల్లో నీళ్లు తిరిగాయి.. ఎందుకంటే ఆయన కన్న కల ఇప్పుడు నిజంగా హైదరాబాద్ వీధుల్లో ఒక నిశ్శబ్ద విప్లవమై నడుస్తోంది. "మనిషిని మనిషిగా గౌరవించిన చోట.. అల్లాహ్ కరుణ కురుస్తుంది." ఆ రోజు ముజాహిద్ రాసిన కథనం సారాంశం ఇదే!

**– ముహమ్మద్ ముజాహిద్, 96406 22076**

# సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

## పదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోని కేంద్రం

## 8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే

## కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం

## మరోమారు కేంద్రమంత్రి గిరిరాజ్‌కు కెటిఆర్ లేఖ

హైదరాబాద్,జనవరి19:
సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. వచ్చే కేంద్ర బ్జడెట్‌లోనైనా సిరిసిల్ల ' మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ÷ళ్లైను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు ' మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. ÷ష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బోధన్ అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఏఎం న్యూస్, బోధన్,జనవరి19:**
బోధన్ పట్టణ అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, మాజీ ఎమ్మెల్యే షకీల్ హయాంలో మంజూరైన పనులను కూడా నిలిపివేసి ప్రజలను శిక్షిస్తోందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బోధన్ పట్టణం లో జరిగిన బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... బోధన్ పై గులాబీ జెండా ఖాయం అన్నారు. బోధన్ టౌన్ మీటింగ్ చూస్తుంటే నియోజకవర్గ, జిల్లా స్థాయి సభలా ఉందని, ప్రజల ఉత్సాహం చూస్తుంటే బోధన్ మున్సిపాలిటీపై మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. షకీల్ నాయకత్వంలో 36 మంది కౌన్సిలర్లు భారీ మెజారిటీతో గెలవడం తథ్యమన్నారు. కేసిఆర్, కేటిఆర్ సహకారంతో షకీల్ బోధన్ అభివృద్ధికి 100 కోట్లు మంజూరు చేయించారని, అందులో 60 కోట్ల పనులు పూర్తయ్యాయని గుర్తు చేశారు. అయితే గత రెండేళ్లుగా ఇక్కడి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన 40 కోట్ల పనులను చేయకుండా అడ్డుకుందని విమర్శించారు. రోడ్లన్నీ గుంతల మయంగా మారినా కనీసం మరమ్మతులు కూడా చేయలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. ÷ండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, కేవలం దోచుకోవడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. సివిల్ సప్లైస్, లిక్కర్, బొగ్గు కుంభకోణాల్లో మంత్రులు, సీఎం వాటాల కోసం కొట్టుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రేవంత్ రెడ్డిల మధ్య వాటాల పంపకాల్లో తేడాలు వచ్చి రోడ్డున పడ్డారని ఎద్దేవా చేశారు. షకీల్ హయాంలో పగడపల్లి వద్ద నదిపై చెక్ డ్యాం నిర్మించి రైతులకు మేలు చేశామని, ఇప్పుడున్న ఇరిగేషన్ శాఖ మంత్రి, స్థానిక పెద్ద మనుషులు ఒక్క కొత్త చెక్ డ్యాం ఎందుకు కట్టలేకపోయారని ప్రశ్నించారు. ÷లంగాణ ఉద్యమకారులపై తుపాకీ పట్టుకొని తిరిగిన చరిత్ర రేవంత్ రెడ్డిదని, అటువంటి వ్యక్తికి బీఆర్ఎస్ జెండాను తాకే నైతిక అర్హత లేదని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థాయి నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు. గత రెండేళ్లలో కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. ఓటుకు నోటు దొంగ రేవంత్ తెలంగాణ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కొనడానికి డబ్బు సంచులతో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని, ఆయన ఒక తెలంగాణ ద్రోహి అని విమర్శించారు. చంద్రబాబు నాయుడు చెప్పుచేతల్లో నడిచే రేవంత్ రెడ్డికి తెలంగాణ గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు చంద్రబాబు నాయుడు అడ్డు పడ్డాడు కాబట్టే తెలంగాణా ప్రజలు తెలుగుదేశం పార్టీ ని తెలంగాణ నుండి ఆంధ్రకు పంపించారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. ముఖ్యంగా మహిళలకు, వృద్ధులకు ఇచ్చిన మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఇస్తామని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఈ రెండేళ్లలో ఆ డబ్బులు ఇవ్వకుండా మహిళలను మోసం చేశారు. అంటే ఒక్కో మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 60,000 బాకీ పడింది' అని ప్రశాంత్ రెడ్డి లెక్కలతో సహా వివరించారు. రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీల వీడియోలను (పెన్షన్ పెంపు, మహిళలకు ఆర్థిక సాయం) ప్రతి ఇంటికి వెళ్లి చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 'మాట తప్పిన కాంగ్రెస్ కు ఓటు ఎందుకు వేయాలి?' అని ప్రజలు కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ మాత్రమే శ్రీరామరక్ష అని, బీఆర్ఎస్ పార్టీని మళ్ళీ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బోధన్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టికెట్ ఎవరికి వచ్చినా, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బోధన్ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు షకీల్, జిల్లా పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డి, గణెళిష్ గుప్తా, మాజీ ఎమ్మెల్సీ విజిగౌడ్, గిర్ధవర్ గంగారెడ్డి, నర్సింగ్ రావు మాజీ జెడ్పిటిసి లు, ఎంపీపీలు, సర్పంచులు ఎంపిటిసి లు, పార్టీ ప్రతినిధులు, పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# కొల్లూరి భరత్ పుట్టినరోజు వేడుకలలో ఫేస్ 2 నివాసి రాకేష్ యాదవ్..

**ఏ ఎం న్యూస్ పటాన్చెరు:**



ప్రజల కోసం తపన పడే నాయకులు చాలా అరుదుగా ఉంటారు ప్రజల సమస్యలను పట్టించుకోని వాటిని ప్రభుత్వ అధికారుల దగ్గరకు తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే వారిలో కొంతమంది నాయకులు ముందుంటారు. ప్రజల సమస్యల ను తెలుసుకొని తన వంతు సహాయం చేసే నాయకులు కొందరు ఉంటారు. ఈ పైన చెప్పిన మూడు కోణాలు కలగలిసిన నాయకుడు, అందరినీ కలుపుకొని పోయే, తన చిరునవ్వుతో ఆప్యాయంగా అందరినీ పలకరించే సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం నూతనంగా జిహెచచవతీతీచంసిలో కలిసిన తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్. అటువంటి గొప్ప మనసున్న కొల్లూరు భరత్ పుట్టినరోజు సందర్భంగా వారిని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి భుజాల మీదకు ఎత్తుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు డబల్ బెడ్ రూమ్ ఫేస్ 2( ఫేస్ టూ ) బ్లాక్ 97 నివాసి యూత్ లో మంచిపట్టున రాకేష్ యాదవ్. ఈ పుట్టినరోజు వేడుకల్లో రాకేష్ యాదవ్ తో ఫేస్ 2 లో అందరికీ సుపరిచితంగా ఉండే స్థానికుడు, యూత్ ఐకాన్ విష్ణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాకేష్ యాదవ్ మాట్లాడుతూ కొల్లూరి భరత్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఈరోజు నాకు గుర్తుండే ప్రత్యేకమైన రోజు అని అన్నారు.

# ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

**ఏఎం న్యూస్, న్యూఢిల్లీ,జనవరి19:**
ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ సమర్థించదని, ప్రపంచ దేశాలను కూడా ఇదే కోరుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కీ బజీలి తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ దిల్లీలో సమావేశమ య్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు. కాగా గతేడాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్–పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కీ స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. కాగా గతేడాది పోలండ్ విదేశాంగ మంత్రి రాడోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

# భయపెడుతున్న వెండి ధరలు

**ఏఎం న్యూస్, ముంబై,జనవరి19:**
వెండి ధరలు దూసుకెళుతున్నాయి. పెట్టుబడిదారుల ఆసక్తిని ఆకర్షిస్తూ ఈ తెల్లని లోహం సరికొత్త రికార్డులను తాకుతోంది. ఈ జనవరి నెలలోనే ఇప్పటివరకు 22 శాతం మేర వెండి ధర పెరిగింది. ప్రధాన పెట్టుబడి సాధనాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తోంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 3 లక్షల మైలురాయికి అత్యంత చేరువలో ఉంది. గత శుక్రవారం ఎంసీఎక్స్‌లో కిలో వెండి ధర రూ. 2,87,762 వద్ద ముగిసింది. గత ఏడాది ఏప్రిల్ లో రూ. 95,917గా ఉన్న ధర, అప్పటి నుంచి దాదాపు 200 శాతం పెరగడం గమనార్హం. సాధారణంగా మల్టీబ్యాగర్ స్టాక్స్ లో కనిపించే ఈ తరహా రాబడి, కమోడిటీలో నమోదు కావడం విశేషం. గత వారమే కిలో వెండి రూ. 2,92,960 వద్ద సరికొత్త రికార్డును సృష్టించింది. తాజాగా వెండి ధరలు కిలోకు మూడు లక్షల మార్క్ దాటి 3.18 లక్షల వద్ద కొనసాగుతోంది. రోజురోజుకూ వేలల్లో ధరలు పెరగడం చూస్తున్నాం. వెండి ధరకు ఇంతటి డిమాండ్ రావడానికి పలు అంతర్జాతీయ అంశాలు దోహదం చేస్తున్నాయి. గత మూడేళ్లుగా పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేసిన ప్రపంచ కేంద్ర బ్యాంకులు, ఇప్పుడు తమ నిల్వల్లోకి వెండిని కూడా చేర్చుకుంటున్నట్లు వస్తున్న నివేదికలు ధరలకు మరింత ఊతమిస్తున్నాయి. దీనికి తోడు, మార్కెట్లో భౌతిక వెండి నిల్వలు తగ్గడం కూడా ధరల పెరుగుదలకు మరో కారణంగా నిలుస్తోంది. నిజానికి, 2025 ప్రారంభంలో వెండిపై పెట్టుబడిదారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. గత ఏడాది చివరి నాటికి వెండి ధర రూ. 1,10,000 చేరుకుంటుందని విశ్లేషకులు అంచనా వేయగా, ఆ మార్కును చాలా ముందే దాటేసింది. ఆ తర్వాత కూడా ఆగకుండా రూ.2,54,000 స్థాయిని తాకి, అంచనాలను తలకిందులు చేసింది. ప్రస్తుత ముగింపు ధర ప్రకారం చూస్తే ? రూ. 3 లక్షల మైలురాయిని దాటడానికి వెండికి కేవలం 4.2 శాతం పెరుగుదల మాత్రమే అవసరం. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల దఅష్టి ఇప్పుడు పూర్తిగా వెండిపైనే కేంద్రీకృతమై ఉంది.

# మహాపూజతో నాగోబా జాతర ప్రారంభం

## వేలాదిగా తరలివచ్చిన ఆదివాసీలు

## నాగోబా జాతరలో ఎంపి నగేశ్ పూజలు

ఆదిలాబాద్,జనవరి19:
ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా జాతర ఆదివారం అర్ధరాత్రి మహాపూజతో అట్టహాసంగా ప్రారంభమైంది. ఆదివాసీ సంప్రదాయ రీతిలో సన్నాయి మోతలు, డోలు వాయిద్యాలు, దివిటీల కాంతుల మధ్య మెస్రం వంశీయులు.. నాగోబాను గంగా జలంతో అభిషేకిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతి నిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆదిలాబాద్ ఎంపి జి. నగేశ్ నాగోబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సంప్రదాయ గోండు పద్దతిలో ఆయన పూజలు నిర్వంచారు. జాతర సందర్భంగా పోలీసులు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశారు. దర్శనానికి భారీగా భక్తులు తరలివస్తున్నారు.నాగోబా జాతర.. ఆసియాలోనే రెండో అతిపెద్ద గిరిజన జాతరగా ఖ్యాతి గాంచింది. పుష్యమాసంలో నెలవంక కనిపించిన అనంతరం మెస్రం వంశీయులు.. ఈ నాగోబా జాతరకు శ్రీకారం చుడతారు. డిసెంబర్ 30న మెస్రం వంశీయులు కేస్లాపూర్ నుంచి పాదయాత్రగా హస్తినమడుగుకు చేరుకొని.. అక్కడ సేకరించిన పవిత్ర గంగాజలంతో కేస్లాపూర్ చేరుకున్నారు. ఆ గంగాజలంతో ఆదివారం అర్ధరాత్రి ఆదిశేషుడికి అభిషేకం చేసి మహాపూజలు నిర్వహించడం ద్వారా ఈ జాతరను ప్రారంభించారు.నాగోబా మహాపూజతో ఆదివారం ప్రారంభమైన జాతర.. ఈనెల 23వ తేదీ వరకూ కొనసాగనుంది. ఈ జాతరలో భాగంగా 20న పెర్సపేన్, బాన్ పేన్ పూజలు, 22న నాగోబా దర్బార్ నిర్వహించనున్నారు. 23న బేతాల్ పూజ, మండగాజాలింగ్ పూజలతో నాగోబా జాతర ముగియనుంది. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకండా సరిహద్దు రాష్ట్రాల నుంచీ అధిక సంఖ్యలో భక్తులు భారీగా తరలి రానున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# చెన్నూరు మున్సిపాలిటీలో ఓటరు జాబితాలో తప్పులు

**చనిపోయిన వారికి చోటు కల్పించారన్న బాల్క సుమన్**

**ఆదిలాబాద్,జనవరి19:**
చెన్నూరు బల్దియా ఓటర్ల జాబితాలో అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమైంది. తొలి జాబితాలోని పొరపాట్లను సరిచేసి ఓటర్ల జాబితాను విడుదల చేయాలన్న ఎన్నికల సంఘం ఆదేశాలను తుంగల తొక్కి తప్పుల తడకలతో ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసింది. ఇందులో ఒక్కో ఓటరు పేరు రెండు నుంచి మూడు వార్డుల్లో ఉండగా.. గతేడాది మృతి చెందిన మృతుల సంఖ్య సైతం జాబితాలో ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ కూడా విమర్శలు గుప్పించారు. చెన్నూరు అధికారులు గొప్ప మనసు చాటుకున్నారని.. సచ్చినోళ్లకు ఓటు హక్కు కల్పించిన పుణ్యాత్ములు అని సెటైర్లు వేశారు. అవసరమైతే ఆత్మలకు టికెట్ ఇవ్వాలని ఈ మహాత్ములు కోరుతారేమో అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ పాలనలో ఇవన్నీ కామనే అని సామాన్యులు అంటున్నారని తెలిపారు. చెన్నూర్ మున్సిపాలిటీలో మొత్తం 19,903 మంది ఓటర్లు ఉండగా.. ఇందులో 400లకు పైగా మృతులకు ఓట్లు ఉన్నాయి. వార్డుకు 900 నుంచి వెయ్యి మంది ఓటర్లు ఉండగా.. 25 నుంచి 30 వరకు మృతులకు ఓట్లు ఉండటం గమనార్హం. వార్డుల వారీగా ఓటరు జాబితాలను పరిశీలించిన రాజకీయ పార్టీల నాయకులు అధికారుల తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ ద్వారానే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తుండగా.. ఏడాదిలో ఎంతమంది మృతిచెందారనే జాబితా అధికారుల ఉంటుందని.. దాని ప్రకారం మృతుల ఓట్లను తొలగించడం లేదని మండిపడుతున్నారు. ఆత్మల పేర్లను ఓటర్ జాబితాలో పొందపరచడంపై విమర్శలు గుప్పిస్తున్నారు.

# సీపీఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభకు తరలిన ఉప్పల్ నియోజకవర్గ కార్యకర్తలు

**ఏ ఎం న్యూస్ ఓయూ:**




ఖమ్మంలో జరుగుతున్న సీపీఐ శతాబ్ది వందేళ్ళ భారీ బహిరంగ సభకు సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి తరపున పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు.సీపీఐ జిందాబాద్, ప్రజా పోరా టాలు వర్ధిల్లాలి అంటూ నినాదాలతో ప్రత్యేక బస్సుల్లో వెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు ధర్మేంద్ర, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ అహర్నిశలు ప్రజల పక్షాన రాజీలేని పోరాటాలు చేస్తున్నదని, అధికార కాంక్ష లేకుండా నిత్యం ప్రజా ఉద్యమాలకు రూపకల్పన చేసి ప్రజలతో మమేకమై ఉన్న ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు. అందుకే 100 సంవత్స రాలుగా ఉజ్వల పోరాట ఘట్టాలు... వెలకట్టలేని త్యాగాలతో పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జెండా సీపీఐ అని అన్నారు. కానీ ప్రస్తుత రాజకీయాలు సేవా గుణాన్ని మరిచారని, ధన దోపిడీ ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారే తప్ప ప్రజా ఆకాంక్షలకు తగ్గట్టుగా పాలించడం లేదన్నారు. అందుకే 100ఏళ్ల ఉత్సాహంతో రానున్న రోజుల్లో సీపీఐ ఆధ్వర్యంలో ప్రస్తుత పరిస్థితులకు తగట్టుగా ప్రజా ఉద్యమాలను రూపొందిస్తామని వారు తెలిపారు.ఈ ఖమ్మంకు తరలిన వారిలో సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి సభ్యులు నారా నర్సింహా, పి. రామ్ నారాయణ,లక్ష్మీ నారాయణ, పరమేశ్వర్, సీపీఐ ఉప్పల్ మండల సహాయ కార్య దర్శి ఎండీ. బషీర్, మండల కార్యవర్గ సభ్యులు మిరియాల సాయిలు, నర్సింహా రావు, రాఘవేంద్రరావు, రాజేందర్, జాన్, భిక్షపతి, నర్సింగరావు, స్వామి దాస్, కుమార్, శ్రీనివాస్, కృపా కర్, ఆదినారాయణ, రాజమల్లయ్య, శోభ, రజిని, శ్రీధర్ రెడ్డి, ఏఐవైఎఫ్ నేతలు మహేష్, అజీమ్, సమీర్, కుమార్, ఏఐవైఎఫ్ నేతలు గిరిబాబు, శేఖర్, జహంగీర్, సతీష్, సాయినాథ్, టూరిజం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి లతో పాటు 80మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కుమ్మరి సామాజిక వర్గం సర్పంచులు, ఉప సర్పంచ్‌లను ఘన సన్మానం

**ఏ ఎం న్యూస్ ఓయూ:**



స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో కుమ్మర్ల రాజకీయ చైతన్య సదస్సు ఘనంగా నిర్వహించారు .తెలంగాణ తోపాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి శాలివాహన ప్రజాపతి నాయకులు హాజరయ్యారు రానున్న రోజుల్లో కుమ్మర్లు రాజకీయంగా చైతన్యం కావాలని పిలుపునిచ్చారు ఇటీవల తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కుమ్మరి సామాజిక వర్గం నుండి సర్పంచులుగా ఉప సర్పంచ్ లు గా వార్డ్ మెంబర్లుగా గెలుపు పొందిన 400 పైచిలుకు శాలివాన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ట్రస్ట్ చైర్మన్ నిడిగొండ నరేష్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ దాసారం రాజు ప్రజాపతి జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యూపీ మంత్రి దరంబీర్ ప్రజాపతి రిటైర్డ్ ఐజి పూర్ణచంద్రరావు ప్రేమ్చంద్ ప్రజాపతి శివకుమార్ ప్రజాపతి గుజరాతచవతీతీచక్స్ ఎంపీ దినేష్ అన్న వాడియా ప్రజాపతి రాజస్థాన్ శ్రీపతి దం పీఠాధిపతులు గోవింద్ వల్లభ దాస్ మహారాజ్ ప్రజాపతి అనేక మంది కుమ్మర సంఘం నాయకులు పాల్గొన్నారు మల్లికంటి వీరన్న మల్లికంటి యాకన్న శివానంద్ దునకు యాలాద్రి సిల్వర్ శంకర్ సత్యం ఓయూ నరసన్న శాలివాన వెల్ఫేర్ టెస్ట్ నాయకులు ఆర్గనైజర్స్ అనేకమంది పాల్గొన్నారు.

## హెచ్.ఎం.టి నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిత్యానందకు వినతి పత్రం..

**ఏ ఎం న్యూస్ ఓయూ:**



హెచ్.ఎం.టి నగర్ పెద్ద చెరువులో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగిపోయిందని, దీనివల్ల చెరువు నీరు కలుషితమై దుర్వాసన వస్తోందని నాయకులు వివరించారు. చెరువులో గుర్రపు డెక్క కార ణంగా ఆ ప్రాంతంలో దోమలు విపరీతంగా పెరిగిపోయాయని, తద్వారా స్థానిక ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా ఎమ్ డివిజన్ పరిధిలో నిలిచిపోయిన రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ పనులు మరియు ఇతర అభివృద్ధి పనులను తక్షణమే పునఃప్రారంభించాలని కోరారు. డివిజన్లోని ప్రజలు ఎదుర్కొంటున్న ఈ తీవ్రమైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి, రమేష్ గౌడ్, అశ్వద్ధామ రెడ్డి, మహేష్ యాదవ్, మునీరుద్దీన్, రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు..

## ముచ్చర్ల సత్తన్న 93 జయంతి వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### – ఉస్మానియా యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాలు

**ఏ ఎం న్యూస్ ఓయూ:**



ఉస్మానియా యూనివర్సిటీ లోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ముచ్చర్ల సత్తన్న 93 వ జయంతి కార్యక్రమం ఈ నెల రవీంద్ర భారతి లో నిర్వహించడం జరుగుతుంది అని దానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది అని వారు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మొదటి తరం వాగ్గేయకారుడు, వైతాళికుడు, తెలంగాణ ఉద్యమం కారుడు ముచ్చర్ల సత్తన్న అని, వారు ముచ్చర్ల గ్రామంలో పుట్టి తన ఊరు పేరునే మార్చుకున్న గొప్ప ఉద్యమ కారుడు అని వారు తెలిపారు. 1959 పంచాయితీ వ్యవస్థ వచ్చిన తరువాత ముచ్చర్ల గ్రామ సర్పంచ్ గా, రెండు సార్లు పంచాయితీ సమితి ప్రెసిడెంట్, హనుమకొండ సమితి ప్రెసిడెంట్ గా పనిచేసి, 1983 లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ నుండి హనుమ కొండ నుండి ఎమ్మెల్యే గా తన రాజకీయ గురువు హయగ్రీవ చారి మీద 21,415ఓట్ల మెజారిటీ తో గెలుపొంది, 1983 నుండి 1985 వరకు రవాణా శాఖ మంత్రి గా పనిచేసారు అని వారు తెలి పారు.1952 నాన్ ముల్కి, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమం లో క్రియాశీలిక పాత్ర పోషించాడు. 1953 స్టేట్ రీ ఆర్గనైజషన్ కమిషన్ ముందు రాబోయే ప్రమాదం ను ముందే గ్రహించి తెలంగాణ సోదరా తెలుసోకోరా మోస పోకురా అని తన పాటలతో ఉద్యమం చైతన్య పరచటంలో ముందు పాత్ర వహించాడు అని వారు తెలిపారు. ముచ్చర్ల సత్యనారాయణ గారి సాహిత్యం, ఉద్యమం చరిత్ర ను పాఠ్యంశాలలో చేరల్చాలని వారు ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం ను పెద్ద ఎత్తున విద్యార్థులు, మేధావులు హాజరు అయి విజయవంతం చేయాలని వారు తెలిపారు ఈ కార్య క్రమం లో విద్యార్థి నాయకులు దర్శనం జాన్, అందె కృష్ణ, రవి నాయక్, వంశీ, కొమ్మనబోయిన సైదులు, కృష్ణం రాజు, వినయ్, సాయి కృష్ణ, అంజన్, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## రెండు నెలలుగా బోర్ రిపేర్ పట్టించుకోని అధికారులు, అధికార ప్రతినిధులు

**ఏ ఎం న్యూస్ ఓయూ:**




నాచారం బస్తీ దావఖాన సమీపంలో గల బోర్ మోటర్ గత 2 నెలలుగా రిపేర్ వల్ల నీళ్ళు లేక హాస్పిటల్ కు వచ్చిన జనాలు,మార్కెట్ లోని వ్యాపారస్తులు ఇబ్బందులు పడటం ఎటువంటి చొరవతీసుకొని పట్టించుకోని అధికార ప్రతినిధులు, అధికారులు. ఈ విషయం బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ దృష్టికి రావటంతో అక్కడకి వెళ్లి పరిశీలించి అక్కడవున్న స్థానికులతో, అధికారులకు ఫోన్ చేసి మాట్లాడటం జరిగింది.అధికారులు నిర్లక్ష్యం చేస్తే తగదు అని ఆపై అధికారులతోనైనా మాట్లాడి త్వరితగతిన బాగు చేపిస్తా అని వారికి హామీ ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో స్థానికులు లక్ష్మణ్, మల్లేష్ యాదవ్,బాలరాజ్,రమేష్, శ్రీనివాస్,రాఘవేంద్ర,యోగి,రవి, చిన్నా,మరియు బీజేపీ నాయకులు చంద్రమౌళి, క్రాంతి కుమార్,మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.

## వివరాలు వెల్లడించిన ఏఎస్ఐ అలెగ్జాండర్..

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :**



ఒక అతను స్పృహ తప్పి పడిపోయాడని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ కు పక్కనే ఉన్న అపార్ట్మెంట్ వాచ్మెన్ సమాచారం( చరవాణి ద్వారా) అందించాడు. సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ పోలీస్ లు సంఘటన స్థానానికి వెళ్లి ఆ వ్యక్తిని చికిత్స నిమిత్తం ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కి తరలించారు. ఆసుపత్రి డాక్టర్లు చికిత్స చేస్తుండగా 15 వ తారీకున(జనవరీ 2026) సాయంత్రం ఐదు గంటల సమయంలో మృతి చెందాడు అని డాక్టర్లు నిర్ధారించారు అని జూబ్లీహిల్స్ ఏఎస్ఐ అలెగ్జాండర్ మీడియాకు ఒక లేఖ విడుదల చేశారు. ఆ లేఖలో అతని పేరు వెంకటస్వామి అని చెప్పాడని, అతనికి మతిస్థిమితం సరిగ్గా లేదు అని అక్కడ ఉన్న వారి ద్వారా తెలుసుకున్న సమాచారాన్ని బట్టి, రెండు రోజుల నుంచి అదే ఏరియాలో తచ్చాడుతున్నాడని ప్రకటన లో తెలిపారు. ఈ ఫోటో చూసి గుర్తుపట్టినవారు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ కు వచ్చి నన్ను సంప్రదించగలరని లేఖ లో తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని అలెగ్జాండర్ వివరణ ఇచ్చారు.

## స్వర్గీయ ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఘన నివాళులు అర్పించిన డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :**



స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ డా. ఉండవల్లి శ్రీదేవి. ఈ సందర్భంగా ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఆ రోజుల్లోనే స్వర్గీయ ఎన్టీఆర్ 2 రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని తీసుకువచ్చారని అన్నారు. మామ గారి బాటలో వారి అల్లుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నారని, వారి బాటనే నా అడుగుగా చేసుకుంటూ ముందుకు వెళ్తానని ఉండవల్లి శ్రీదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉండవల్లి శ్రీదేవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విజేతలకు చెక్కును అందజేసిన మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్

**ఎ ఏం న్యూస్, పటాన్చెరు:**




మహాత్మా పూలే ప్రీమియర్ లీగ్ సీజన్ టోర్నమెంట్ 1(వన్) లో 28 టీములు పాల్గొని వారిలోని క్రీడా ప్రావిణ్యతను వెలికి తీసి, గెలుపోటములు సహజం కనుక టీకేబి పాంథర్స్ టీం విజేతగా నిలిచింది. టీకేబి పాంథర్స్ టీం కెప్టెన్ గా విష్ణు కొనసాగుతున్నారు. రన్నరప్ గా వారియర్స్ 14 టీం ను ప్రకటించారు. వారియర్స్ టీం 14 కెప్టెన్ గా ఖలీద్ కొనసాగుతున్నారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేయడానికి కార్యక్రమ నిర్వాహకుల ఆహ్వాన మేరకు సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం నూతనంగా జిహెచచవతీతీచంసి లో కలిసిన తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతకు( టీకే బి పాంథర్స్ టీం ) ట్రోఫీతో పాటు చెక్కుని బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కొల్లూరు భరత్ కి శాలువాతో ఘనంగా సన్మానించారు నిర్వాహకులు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ కమిటీ నిర్వాహకుల లో సభ్యులు, ఎంపీపీఎల్ చీఫ్ ఆర్గనైజర్ విష్ణు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ ఇంత ఘనంగా జరగడానికి మొదటి నుంచి మాకు ప్రోత్సాహాన్ని ఇచ్చి, నేనున్నా అనే భరోసాని కల్పించి, టోర్నమెంట్ ఇంత ఘనంగా జరగడం, జరగడానికి మూల కారణం అయిన కొల్లూరి భరత్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. టోర్నమెంట్ ప్రతి సంవత్సరం ఇలాగే ఘనంగా జరుగుతుందని, ప్రతి సంవత్సరం దీనికి మించి ఆటల పోటీలు ఉంటాయని, ఆ దిశగా నా ప్రయత్నం ఉంటుందని అన్నారు.

### కొల్లూరి భరత్ పుట్టినరోజు వేడుకలలో

## సెక్టార్ 2 అధ్యక్షుడు, ఆల్ బ్లాక్ అడ్మిన్స్..



**ఎ ఏం న్యూస్, పటాన్చెరు:**

జంట నగరాల నుండి ఎక్కడెక్కడ నుంచి వచ్చి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులుగా ఉన్నవారికి ఒక అన్నల, అండగా ఉంటూ, ఎవరికి ఏ సమస్య వచ్చినా తన వంతు సహాయం చేస్తూన్న మనసున్న మంచి మనిషి, సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం, పటాన్చెరు నియోజకవర్గం జిహెచచవతీతీచంసిలో నూతనంగా కలిసిన తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ పుట్టినరోజు సందర్భంగా రెండు పడకల సముదాయం గా పిలవబడే డబల్ బెడ్ రూమ్ ఫేస్ టు (ఫేస్ 2) సెక్టర్ టు అధ్యక్షుడు కే.అయ్యప్ప ఆధ్వర్యంలో కొల్లూరి భరత్ ని మర్యాదపూర్వకంగా వారి క్యాంపు కార్యాలయంలో కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రత్యేకంగా తెప్పించిన కేక్ ని వారితో కట్ చేపించి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప టీం సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫేస్ 2 అన్ని బ్లాక్ ల అడ్మిన్స్ పాల్గొన్నారు.

### శ్రీ శివాంజనేయ స్వామి దేవస్థానం

## అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

### - ఆలయ కమిటీ సభ్యులు.. వచ్చే నెల 8న ఆలయ కమిటీ ఎన్నికలు

**ఏ ఎం న్యూస్ ఓయూ:**



తార్నాకలోని హనుమాన్ నగర్లో 250 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ శివాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. శ్రీ శివాంజనేయ స్వామి దేవస్థానం మరింత అభివృద్ధి చేసేందుకు నూతన కమిటీని వేయాలని ఆదివారం కమిటీ సభ్యులు ఆలయ ప్రాంగాణంలో సమావేశమై తీర్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 250 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ శివాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ గడువు ముగిసినందున ఆలయ అభివృద్ధి కోసం వచ్చె నెల 8న ఆలయ కమిటీ ఎన్నికలు నిర్వహించాలని సమావేశంలో తీర్మానించడం జరిగిందని తెలిపారు. కావున తార్నాక, హనుమాన్ నగర్, గోకుల్ నగర్, లాలాపేట్, ఎర్రకు కాలనీవాసులతో పాటు, భక్తులు 8న జరిగే ఆలయ కమిటీ ఎన్నికలలో పాల్గొని ఆలయ అభివృద్ధికి తగిన తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునరుద్ధరణ సభ్యులు, శ్రేయోభిలాషులు, భక్తులు పాల్గొన్నారు.

### అమావాస్య సందర్భంగా

## లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**ఏ ఎం న్యూస్ ఓయూ:**



లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లాలాపేట్ లోని ప్రధాన రహదారిపై అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం మహాభాగ్యం అని శాశ్వత గౌరవ అధ్యక్షులు నేతి రాములు గుప్త పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి నెల అమావాస్య రోజు నిర్వహిస్తున్న కార్యక్రమంలో వందలాది మంది కి అన్నదానం చేస్తున్నట్టు తెలి పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మడిపడిగ శ్రీనివాస్ గుప్త, ఉపాధ్యక్షులు ఎలగందుల లక్ష్మణ్ గుప్తా, పందిరి సాంబశివరావు గుప్తా, ప్రధాన కార్యదర్శి ఇంగు వెంకటేశం గుప్తా, కోశాధికారి చిదిరె వీరభద్రయ్య, అదనపు కోశాధికారి నీలా రమేష్ తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## భవిష్ డయాగ్నొస్టిక్ సెంటర్ నందు ఉచిత వైద్య శిబిరం

**ఏ ఎం న్యూస్ ఓయూ:**




బీబీనగర్ మండలం బీబీనగర్ పట్టణం లోని భవిష్ డయాగ్నొస్టిక్ సెంటర్ నందు శ్రీ ఆర్ కె హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్లె పల్లకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 130 వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరం నందు బీబీనగర్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు బిపి, షుగర్, దీవీణ ( ఎముకల దృఢత్వం ) మొదలగు పరీక్షలు నిర్వహించి ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజకుమార్ చే ఉచిత కన్సల్టేషన్ నిర్వహించారు. తదనంతరం డాక్టర్ సలహా మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ ఉచిత వైద్య శిబిరం నందు 100 మంది వరకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు భవిష్ డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు కొండల్ రెడ్డి తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోలి నరసింహారెడ్డి ప్రారంభించారు. ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యం, డాక్టర్లు ఇలా తమ పట్టణానికి విచ్చేసి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి డాక్టర్ కన్సల్టేషన్ ఏర్పాటు చేసి వారికి అవసరం ఉన్న మందులను ఉచితంగా అందించడం చాలా మంచి విషయం అని , ఈ మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు భవిష్ డయాగ్నస్టిక్స్ సెంటర్ యాజమాన్యాన్ని, శ్రీ ఆర్కే హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. ముఖ్యంగా ఇప్పటివరకు 130 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి నిరంతరం ప్రజల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా నిర్విరామంగా కృషి చేస్తున్న డాక్టర్ చావా రాజ్ కుమార్ ని ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.


## బానోత్ అర్జున్ బాబుకు ఓయూ డాక్టరేట్

**ఏ ఎం న్యూస్ ఓయూ:**



తెలంగాణ ఉద్యమకారుడు, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బానోత్ అర్జున్ బాబు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో డాక్టరేట్ పట్టా సాధించారు. ఓయూ ప్రొఫెసర్ స్మిత సాంబ్రాణి పర్యవేక్షణలో "కంపేరేటివ్ స్టడీ ఆఫ్ ఆన్‌లైన్ అండ్ ఆఫ్‌లైన్ షాపింగ్: ఏ కేస్ స్టడీ ఆఫ్ హైదరాబాద్, తెలంగాణ" అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఖమ్మం జిల్లా కస్నాతండాకు చెందిన అర్జున్ బాబు, మొదటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివారు. డిగ్రీ వరకు ఖమ్మం జిల్లాలోనే చదివిన ప్రతిష్టాత్మక జీచీఖ యూనివర్సిటీలో వీదీూ సీటు సంపాదించారు. అనంతరం పట్టుదలతో చదివి ఓయూలో పీహెచ్?డీ సీటు సాధించిన అర్జున్ బాబు ఒకవైపు పరిశోధన కొనసాగిస్తూనే మరోవైపు తెలంగాణ విద్యార్థి ఉద్యమంలో మమేకమయ్యారు. విద్యార్థి దశ నుండే తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఆయన, నిబద్ధత కలిగిన కాంగ్రెస్ కార్యకర్తగా రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో యాత్ర'లో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు (4080 కి.మీ) పూర్తిస్థాయిలో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం పొందారు. తన ఎదుగుదలకు సహకరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, తల్లిదండ్రులకు మరియు గురువులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. చదువుతో పాటు సామాజిక బాధ్యతలోనూ ముందుండటం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఆయనను ప్రశంసించారు.

# మన శంకర వరప్రసాద్ దూకుడు




## 292 కోట్ల గ్రాస్ కలెక్షన్లతో రికార్డు

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతి బ్లాక్‌బస్టర్ 'మన శంకర వరప్రసాద్ గారు' బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగిస్తోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ప్రధానంగా ఆకట్టుకునేలా రూపొందిన ఈ చిత్రం విడుదలైనప్పటి నుంచే హౌస్‌ఫుల్ షోలను నమోదు చేస్తూ, అద్భుతమైన వసూళ్లతో ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా మొదటి వారం పూర్తయ్యే సరికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.292 కోట్ల గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం ఇదే జోరు కొనసాగితే, అతి త్వరలోనే రూ.300 కోట్ల క్లబ్‌లోకి ఈ చిత్రం అడుగుపెట్టడం ఖాయమని అంటున్నారు. ఈ స్థాయి వసూళ్లతో 2026 సంవత్సరానికి టాలీవుడ్‌కు అదిరిపోయే ఆరంభం లభించినట్టైంది. సంక్రాంతి బరిలో విడుదలైన ఇతర చిత్రాలతో పోలిస్తే, 'మన శంకర వరప్రసాద్ గారు' స్పష్టమైన ఆధిక్యంతో ముందంజలో నిలిచింది. బలమైన కథనం, అనిల్ రావిపూడి మార్క్ కామెడీ టైమింగ్, చిరంజీవి వింటేజ్ స్టైల్ నటన సినిమాకు ప్రధాన బలంగా మారాయి. పైగా రాబోయే వారం రోజుల పాటు పెద్దగా పోటీ లేకపోవడంతో, వసూళ్లు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో చిరంజీవి పాత్ర ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోగా, నయనతార కథానాయికగా తనదైన ఆకర్షణతో కీలక పాత్ర పోషించింది. కుటుంబ ప్రేక్షకులు థియేటర్లకు పెద్ద ఎత్తున రావడంతో పాటు, అన్ని వయసుల ప్రేక్షకులకు నచ్చే అంశాలు సినిమాలో పుష్కలంగా ఉన్నాయి. కామెడీ, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్‌ను సమతూకంగా మేళవించిన విధానం సినిమాకు ప్లస్ అయింది. సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమా, వాణిజ్యపరంగా నిర్మాతలకు భారీ లాభాలను అందిస్తోంది. కలెక్షన్ల జోరు కొనసాగుతుండటంతో, మేకర్స్ ఇంకా బలమైన ప్రమోషన్లను ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, రాబోయే రోజుల్లో సినిమా మరిన్ని రికార్డులు సృష్టించే అవకాశముందని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే, మెగాస్టార్ చిరంజీవి ఖాతాలో మరో బ్లాక్‌బస్టర్‌గా 'మన శంకర వరప్రసాద్ గారు' నిలిచింది. బాక్సాఫీస్ వద్ద కొనసాగుతున్న ఈ ప్రభంజనం, ఈ ఏడాది టాలీవుడ్‌కు గో÷-డలెన్ స్టార్ట్‌గా మారిందని చెప్పొచ్చు.



## వరుణ్‌తేజ్ మూవీ కొరియన్ కనకరాజు

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం కొరియన్ కనకరాజు పై అభిమానుల్లో భారీ



అంచనాలు ఏర్పడ్డాయి. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ కామెడీ-ఫాంటసీ ఎంటర్‌టైనర్ నుంచి తాజాగా విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా పై క్రేజ్‌ను మరింత పెంచి ంది. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ప్రాజెక్ట్ టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను విడుదల చేయగా, అది అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాతో వరుణ్ తేజ్ తొలిసారిగా హారర్ ఫాంటసీ జానర్‌లో అడుగుపెడుతున్నారు. గ్లింప్స్‌లో ఆయన మాస్ లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలి చింది. విదేశాల్లోని ఒక పోలీస్ స్టేషన్ నేపథ్యంలో సాగే సన్నివేశంలో, కమెడియన్ సత్యను పోలీ సులు కొడుతుండటం, ఆ సమయంలో కామెడీ ట్రాక్ నడుస్తూనే హీరో స్టైలిష్‌గా ఎంట్రీ ఇవ్వడం ప్రేక్షకులకు హుషారును కలిగిస్తోంది. 'వీడు మన కనకరాజు కాదమ్మో' అంటూ సత్య చెప్పే డైలాగ్‌కు, 'నేను తిరిగొచ్చేశా' అంటూ వరుణ్ తేజ్ కొరియన్ భాషలో ఇచ్చే కౌంటర్ ప్రత్యేకంగా హైలైట్ అవుతోంది. ఈ సన్నివేశం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలాగే సీనియర్ నటి తులసి, కమెడియన్ సత్య కీలక పాత్రల్లో కనిపించనున్నారు. యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్లపై ఈ సినిమాను భారీ స్థాయిలో సంయుక్తంగా నిర్మిస్తున్నారు. లెజెండరీ కంపోజర్ తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. వరుణ్ తేజ్ తమన్ కాంబోలో గతంలో వచ్చిన 'తొలిప్రేమ' సినిమా మ్యూజి కల్‌గా పెద్ద హిట్ కావడంతో, ఈ సినిమాపై కూడా మ్యూజిక్ పరంగా భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్న ఈ సినిమాను సమ్మర్ సీజన్‌లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. గత కొంతకాలంగా వరుణ్ తేజ్‌కు సరైన కమర్షియల్ హిట్ పడకపో వడంతో, 'కొరియన్ కనకరాజు'తో ఆయన బలమైన కమ్‌బ్యాక్ ఇస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. హారర్, కామెడీ, ఫాంటసీ అంశాలను మేళవిస్తూ రూపొందుతున్న ఈ సినిమా, వరుణ్ తేజ్ కెరీర్‌లో ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందేమో అన్న అంచనాలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి.


## సెకండ్ ఇన్నింగ్స్‌లో రేణూదేశాయ్



టాలీవుడ్ ప్రేక్షకులకు రేణు దేశాయ్ పేరు ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సెకండ్ ఇన్నింగ్స్‌లో భాగంగా ఆమె కీలక పాత్రలకే ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్నారు. రవితేజ హీరోగా నటించిన టైగర్ నాగేశ్వరరావు సినిమాలో కనిపించిన రేణు దేశాయ్, ఆ తర్వాత కూడా పలు అవకాశాలు తనను వెతుక్కుంటూ వచ్చినట్టు ఇటీవల వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన రేణు దేశాయ్, సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన సర్కారు వారి పాట సినిమాలో తనకు అవకాశం వచ్చిందని తొలిసారిగా వెల్లడించారు. ఆ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర కోసం దర్శక నిర్మాతలు తనను సంప్రదించారని, కథ, పాత్ర రెండూ తనకు బాగా నచ్చాయని ఆమె చెప్పారు. నటించాలనే ఆసక్తి కూడా ఉన్నప్పటికీ, కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల ఆ అవకాశాన్ని వదులుకోవాల్సి వచ్చిందని తెలిపారు. అయితే ఆ కారణాలేమిటన్నది మాత్రం ఆమె స్పష్టంగా చెప్పలేదు. ఆ విషయాలు బయటపెడితే అనవసరమైన వివాదాలు చెలరేగే అవకాశం ఉందని భావించి మౌనంగా ఉండటం మంచిదని నిర్ణయించుకున్నట్టు రేణు చెప్పారు. ఈ వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. నిజంగా వ్యక్తిగత సమస్యలే కారణమా? లేక ఆ అవకాశాన్ని చేజార్చిన మరో నేపథ్యం ఉందా? అనే చర్చ నడుస్తోంది. మహేష్ బాబు సినిమాలో రేణు దేశాయ్ కనిపించలేకపోవడం అభిమానులను నిరాశపరిచినా, ఆమె సెకండ్ ఇన్నింగ్స్‌పై మాత్రం అంచనాలు పెరుగుతున్నాయి. టైగర్ నాగేశ్వరరావు తర్వాత తాజాగా బ్యాడ్ గర్ల్స్ సినిమాలో కీలక పాత్రలో నటించి మరోసారి తన నటనతో ఆకట్టుకున్నారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆమె ప్రయాణం ఇప్పుడు కొత్త దిశగా సాగుతోందన్నది అభిమానుల అభిప్రాయం.

Mana Cinemalu

## దుస్కర్ హీరోయిన్ సాత్విక గ్లింప్స్ విడుదల




దుల్కర్ సల్మాన్ హీరోగా పవన్ సాధినేని తెరకెక్కిస్తోన్న చిత్రం 'ఆకాశంలో ఒక తార' . ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌ను పరిచయం చేశారు. సాత్విక వీరవల్లి ఇందులో కథానాయికగా నటించనున్నట్లు తెలుపుతూ గ్లింప్స్ విడుదల చేశారు. కనీస వసతులు కూడా లేని పల్లెటూరిలో పుట్టిన అమ్మాయి తన కలలను ఎలా సాధించుకుంది అనే కథాంశంతో ఈ చిత్రం రూపొందనున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. వేసవి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది.

## అందరినీ ప్రేమించే తత్వం భారత్ సొంతం

### ఎఆర్ రహమాన్ వ్యాఖ్యలను విభేదించిన తస్లీమా నస్రీన్





తాను ముస్లిం కావడం వల్లే బాలీవుడ్‌లో అవకాశాలు తగ్గాయని, మారిన అధికార సమీకరణాలు కూడా అందుకు ఓ కారణం కావొచ్చని ఆస్కార్ అవార్డు గ్రహీత, సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఆ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ చేసిన వ్యాఖ్యలను బాలీవుడ్ ప్రముఖులతో సహా అందరూ ఖండిస్తున్నారు. తాజాగా సంచలన రచయిత తస్లీమా నస్రీన్ కూడా స్పందించారు. ఆమె తన ఎక్స్ అకౌంట్‌లో ఓ పోస్టు చేశారు. ఏఆర్ రెహ్మాన్ మనోవేదనను ఆమె తప్పుపట్టారు. రెహ్మాన్ ముస్లిం వ్యక్తే అని, భారత్‌లో ఆయన ఓ ఫేమస్ వ్యక్తి అని, ఇతర ఆర్టిస్టులకన్నా ఆయన సంపాదన ఎక్కువే అని, బహుశా సంపన్న సంగీత దర్శకుడు అయి ఉంటారని, కానీ ముస్లిం కావడం వల్లే బాలీవుడ్‌లో అవకాశాలు రావడం లేదని రెహ్మాన్ ఫిర్యాదు చేస్తున్నారని ఆమె చెప్పారు. బాలీవుడ్‌లో షారూక్ బాద్‌షా అని, సల్మాన్, ఆమిర్, జావిద్ అక్తర్, షబానా అజ్మీ అందరూ సూపర్ స్టార్లే అని ఆమె తెలిపారు. సంపన్నులు, ఫేమస్ వ్యక్తులకు ఎక్కడ ఇబ్బందికర పరిస్థితులు ఉండవని, ప్రాంతం ఏదైనా, కులం ఏదైనా, వర్గం ఏదైనా సమస్య ఉండదని తస్లీమా అన్నారు. కానీ నాలాంటి పేదలకు సమస్యలు ఉంటాయన్నారు.తాను హేతువాదినని, ఎక్కడకు వెళ్లినా సమస్యలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. కానీ ఏఆర్ రెహ్మాన్‌ను హిందువులు, ముస్లింలు, బౌద్ధులు, క్రైస్తవులు, హేతువాదులు విశ్వసిస్తారని, ఆయన మీద జాలిపడే సందర్భం కాదు అన్నట్లు తస్లీమా నస్రీన్ అన్నారు.